# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

**LMD COLONY KARIMNAGAR**

# CAREER DEVELOPMENT CENTRE

**INDUS TOWERS PLACEMENT DRIVE (02-03-15)**

## రేపు 'శ్రీ చైతన్య'లో క్యాంపస్ ప్లేస్‌మెంట్

**తిమ్మాపూర్:** మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కేరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఇండస్ టవర్స్ కంపెనీ సోమవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోందని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఈఈఈ, మెకానికల్ విద్యార్థులు దీనికి అర్హులని చెప్పారు. మార్చి 2న మొదటి రౌండ్‌లో ఆన్‌లైన్ పరీక్ష, మార్చి 3న చివరి రౌండ్‌లో ఇంటర్వ్యూ నిర్వహిస్తారని తెలిపారు. ఇంజినీరింగ్‌లో 58శాతం మార్కులు కలిగిన కళాశాల విద్యార్థులు మార్చి 2న ఉదయం 9.50లకు కళాశాలలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాదరావు, కేరీర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్స్ కే సుధాకర్, చంద్రసేనాచారి, డిపార్టుమెంట్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

**Namaste: 02-03-15**

## రేపు 'శ్రీచైతన్య'లో ఇండస్ టవర్స్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

తిమ్మాపూర్ : మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కేరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఇండస్ టవర్స్ కంపెనీ వారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఈఈఈ, మెకానికల్ విభాగం విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. మార్చి 2న మొదటి రౌండ్‌లో ఆన్‌లైన్ టెస్ట్, 3న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపాళ్లు ఆర్‌వీఆర్‌కే చలం, ప్రసాదరాజు తెలిపారు. డ్రైవ్‌లో శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల, శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు పాల్గొంటారని కేరియర్ డెవలప్‌మెంట్ అధికారి వెంకటేశ్వర్లు చెప్పారు. ఇంజినీరింగ్‌లో 58శాతం మార్కులు కలిగిన విద్యార్థులు మార్చి 2న ఉదయం 9.50 గంటలకు కళాశాలలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. డ్రైవ్‌కు కో ఆర్డినేటర్లుగా సుధాకర్, చంద్రసేనాచారి వ్యవహరిస్తారని వారు పేర్కొన్నారు.

**Sakshi: 02-03-15**